BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper


GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 142 | గురువారం | 04-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## 'లిటిల్ హార్ట్స్' ఒక నాన్‌సెన్స్ సినిమా




ఒకప్పుడు ఫ్యామిలీ హీరోగా తన నటనతో లేడీ ఫ్యాన్స్‌ను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన జగపతి బాబు ప్రస్తుతం పవర్ ఫుల్ విలన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటిస్తూ సెకండ్ ఇన్నింగ్స్‌లో దూసుకుపోతున్నారు. ఇటీవల 'గోదావరి గట్టుపైన' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన ఆయన ఇప్పుడు 'పెద్ది' మూవీతో రాబోతున్నారు. బుచ్చిబాబు సనా, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబోలో రాబోతున్న ఈ చిత్రంలో జగపతి బాబు కీలక పాత్రలో మెప్పించనున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా జూన్ 4న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీ అయిన జగపతి బాబు.. పలు కామెంట్లతో వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన బ్లాక్ బస్టర్ సినిమా 'లిటిల్ హార్ట్స్'పై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. జగపతి బాబు తనదైన శైలిలో మాట్లాడుతూ.. "లిటిల్ హార్ట్స్ అనేది ఒక నాన్‌సెన్స్ సినిమా.. కానీ ఆ డైరెక్టర్ దానిని చాలా బాగా తీశాడు. నిజం చెప్పాలంటే అది ఒక పద్ధతి ప్రకారం సాగే సినిమా ఫార్మాట్ కాదు.. స్క్రీన్‌పై ఏది పడితే అది చేశాడు.



చివరికి ఆ సినిమాలో చూపించింది అసలు క్లైమాక్సే కాదు. కానీ, విచిత్రం ఏంటంటే అదే అందరికీ బాగా నచ్చింది, చాలా బాగుంది కూడా. ఆ చిత్రంలో ఉన్న ఆలోచనలు, కథను నడిపించిన ప్రాసెస్ నాకు చాలా బాగా నచ్చాయి" అంటూ సినిమాపై ప్రశంసలు కురిపించారు. సాధారణంగా ఏ విషయాన్నైనా ముక్కుసూటిగా మాట్లాడే జగపతి బాబు, 'లిటిల్ హార్ట్స్' సినిమాను మొదట 'నాన్‌సెన్స్' అంటూనే.. ఆ సినిమాలోని సరికొత్త ప్రయోగాన్ని, దర్శకుడి ఆలోచనా విధానాన్ని మెచ్చుకోవడం ఇప్పుడు ఫిల్మ్‌నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ విషయం సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చిన్న సినిమాను ఆయన అంతలా పొగడటంతో 'లిటిల్ హార్ట్స్' చిత్రబృందం కూడా ఫుల్ ఖుషీ అవుతోంది. మరోవైపు జూన్ 4న రాబోతున్న రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో జగపతి బాబు పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందోనని మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## "ఆ సినిమా విషయంలో చిరంజీవి తప్పు చేశాడు
### వెంకటేష్

మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ తెలుగు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోలుగా తమకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నారు. ఇద్దరూ సమవుజ్జీలు అయినప్పటికీ ఎంతో స్నేహపూర్వకంగా ఉండటం విశేషం. అనేక సందర్భాల్లో వీరి మధ్య ఉన్న స్నేహబంధం అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా చిరంజీవి హీరోగా రూపొందిన మన శంకర వరప్రసాద్ చిత్రంలో వెంకటేష్ కీలక పాత్రలో నటించడం సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. వీరిద్దరూ ఎలాంటి ఈగోలు లేకుండా కలిసి నటించడంతో అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది.

ఇక గతంలో ఒక సందర్భంలో చిరంజీవి చేసిన డాడీ సినిమా గురించి వెంకటేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వెంకటేష్ మాట్లాడుతూ... కొన్ని సంవత్సరాల క్రితం చిరంజీవి డాడీ సినిమా చేశారు. అది అద్భుతమైన చిత్రం. కానీ చిరంజీవి కి ఉన్న భారీ మాస్ ఇమేజ్ కారణంగా ఆ సినిమా ఆశించిన స్థాయి విజయాన్ని అందుకోలేదు. అదే సినిమా నాపై తీసి ఉంటే మరింత పెద్ద విజయాన్ని అందుకునేది అని చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలపై అప్పట్లో సినీ వర్గాల్లో చర్చ కూడా జరిగింది. చిరంజీవికి ఉన్న మాస్ ఇమేజ్, వెంకటేష్‌కు ఉన్న ఫ్యామిలీ హీరో ఇమేజ్ కారణంగా డాడీ వంటి భావోద్వేగ ప్రధాన కథ వెంకటేష్‌కు మరింతగా సరిపోయేదని చాలామంది అభిప్రాయం వ్యక్తం చేశారు.



## రష్మికకు పెరిగిన క్రేజ్

టాలీవుడ్ అగ్ర హీరోయిన్, విజయ్ దేవరకొండ సతీమణి రష్మిక మందాన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రష్మిక, ఆ తర్వాత బడా హీరోలతో సినిమాలు చేసి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ కు వెళ్లారు రష్మిక. పెళ్లి తర్వాత కూడా రష్మిక క్రేజ్ క్రమ క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే రెమ్యూనరేషన్ కూడా భారీగా పెంచినట్లు తెలుస్తోంది.

పెళ్లి తర్వాత వరుస సినిమాలతో ఫుల్ బిజీ అయ్యారు రష్మిక. ఈ క్రమంలో పుష్ప ఫ్రాంచైజీతో నార్త్ లో పెరిగిన క్రేజ్ ను ఆమె క్యాష్ చేసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆమె నటించిన బాలీవుడ్ మూవీ కాక్ టెయిల్ 2 సినిమాకు హీరోయిన్ రష్మిక ఏకంగా రూ. 15 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకున్నట్లు టాలీవుడ్ సర్కిల్స్ లో వార్తలు వస్తున్నాయి. ఇది టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది టైర్ 2 హీరోల కంటే ఎక్కువ కావడం విశేషం. దీంతో ఈ న్యూస్ హాట్ టాపిక్ అయింది.


## మగధీర, రంగస్థలం, ఆర్ఆర్ఆర్ లను మించిపోయేలా పెద్ది !



రామ్ చరణ్ తాజాగా నటించిన మూవీ పెద్ది. బుచ్చిబాబు దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా మెరిశారు. ఈ సినిమా ఎల్లుండి రిలీజ్ కానుంది. ఇలాంటి క్రమంలో సోమవారం విజయవాడలో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ క్రమంలో రామ్ చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మగధీర, రంగస్థలం, ఆర్ఆర్ఆర్ తర్వాత పెద్ది సినిమా నిలుస్తుందని వెల్లడించారు.

ఇలాంటి సినిమాల కోసం చాలా కష్టపడాల్సి ఉంటుందని వెల్లడించారు. అందుకే పెద్ది సినిమా కోసం చాలా కష్టపడినట్లు గుర్తు చేశారు. ఈ పెద్ది సినిమా కథను తన వద్దకు తీసుకువచ్చినందుకు సుకుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన సినీ లైబ్రరీలో పెద్ది సినిమా టాప్ లో నిలుస్తుందని వెల్లడించారు. వ్యక్తిగతంగా తనను మంచి దారిలో నడిపించిందన్నారు. ఈ సినిమాను ఒక ప్రయాణంలా బుచ్చిబాబు సాగించారని వెల్లడించారు. తన అభిమానులందరికీ ఈ సినిమా బాగా నచ్చుతుందని స్పష్టం చేశారు.

## తుది మెరుగుల్లో గూఢచారి 2



అడివి శేష్ 'గూఢచారి' సినిమా విడుదలై ఎనిమిదేళ్లు కావొస్తున్నది. బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించిన ఈ సినిమాకు సీక్వెల్‌గా 'గూఢచారి 2' రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల మధ్య ఇంతటి సుదీర్ఘమైన గ్యాప్ రావడం ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అడివి శేష్‌కి పెరిగిన పానిండియా మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకొని, అన్ని భాషల్లోనూ అంతర్జాతీయ స్పై యాక్షన్ అనుభూతిని ఇవ్వాలనే కసితో.. స్క్రిప్ట్ విషయంలో గానీ, ప్రీ ప్రొడక్షన్ విషయంలో కానీ మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్టు తెలిసింది. తాజా సమాచారం ప్రకారం 'గూఢచారి 2' షూటింగ్ పూర్తయింది. త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలు కానున్నాయి. హై వోల్టేజ్ స్పై థ్రిల్లర్‌గా భారీ కాస్టింగ్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతున్నదని మేకర్స్ చెబుతున్నారు. వినయ్‌కుమార్ సిరిగినీడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మాతలు. ఈ చిత్రంలో ఇమ్రాన్ హాష్మీ విలన్‌గా నటిస్తుండగా, వామిక గబ్బి కథానాయిక పాత్ర పోషిస్తున్నది. అన్నీ కుదిరితే ఈ ఏడాది చివర్లో సినిమా విడుదల కానున్నదని సమాచారం.

BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 142 | గురువారం | 04-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



## రిస్క్ తీసుకోవడానికి నేనెప్పుడూ భయపడను


### దర్శకుడిగా మారడంపై రామ్ పోతినేని ఆసక్తికర కామెంట్స్

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని గత ఏడాది 'ఆంధ్రా కింగ్ తాలూకా' సినిమాతో ప్రేక్షకులను అలరించారు. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద మిక్స్‌డ్ టాక్‌ను తెచ్చుకుంది. గత కొద్ది కాలంగా ఫ్లాపులతో సతమతమవుతున్న రామ్ ఆశలన్నీ 'ఆంధ్రాకింగ్ తాలూకా' సినిమాపై పెట్టుకున్నప్పటికీ నిరాశనే ఎదురైంది. దీంతో రామ్ పోతినేని షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. తన కెరీర్‌లో 23వ ప్రాజెక్ట్ 'RAPO-23' కోసం ఆయన ఏకంగా మెగాఫోన్ పట్టి దర్శకుడిగా మారబోతున్నారు. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటనతోనే మేకర్స్ అంచనాలు పెంచారు. ఇక వరుస ఫ్లాపుల్లో ఉన్న రామ్ దర్శకుడిగా మారడంపై నెటిజన్లు ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో రిస్క్ అవసరమా అని సలహాలు ఇస్తున్నారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా రామ్ ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కెరీర్‌లో రిస్క్ తీసుకోవడానికి తాను ఎప్పుడూ భయపడలేదని, అదే మైండ్‌సెట్‌తోనే ఇప్పుడు దర్శకుడి సీట్లో కూర్చోబోతున్నానని స్పష్టం చేశారు.

సినిమా పరిశ్రమలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరని, అయినప్పటికీ తాను ఎప్పుడూ తన సొంత నిర్ణయాలకే ప్రాధాన్యత ఇస్తూ బతుకుతున్నట్లు రామ్ చెప్పారు. సినిమా రంగంలో దాదాపు 20 ఏళ్ల ప్రయాణం తర్వాత, దర్శకత్వం వైపు అడుగులు వేయడం అనేది తన కెరీర్‌లో చాలా సహజంగా జరిగిపోయిందని ఆయన అభిప్రాయపడ్డారు. తన సినీ జర్నీని గుర్తు చేసుకుంటూ.. కేవలం 18 ఏళ్ల చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చానని, ఈ ప్రయాణంలో చూసిన ఎన్నో ఎత్తుపల్లాలు ఒక నటుడిగా, ఒక వ్యక్తిగా తనను ఎంతగానో మార్చాయని రామ్ చెప్పారు. ఆ అనుభవాలే తనను ఎప్పుడూ ఒదిగి ఉండేలా చేశాయని, కొత్త సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇచ్చాయని తెలిపారు. ఇక తన 23వ సినిమాతో రామ్ దర్శకుడిగా పరిచయం అవుతుండటమే కాకుండా.. ఈ చిత్రానికి ఆయనే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ హీరోగానూ నటిస్తున్నారు. ఇది ఒక మైండ్ బ్లోయింగ్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కబోతోంది. కెమెరా ముందు యాక్ట్ చేస్తూనే, కెమెరా వెనుక దర్శకుడిగా బాధ్యతలు అందుకోవడం అనేది తన కెరీర్‌లోనే అతిపెద్ద క్రియేటివ్ ఛాలెంజ్ అని రామ్ పేర్కొన్నారు. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ కూడా ప్రారంభం కానుంది.

## ఎస్.జె సూర్య 'కిల్లర్' షూటింగ్ సెట్‌లో

# భారీ అగ్ని ప్రమాదం






కోలీవుడ్ స్టార్ నటుడు, దర్శకుడు, నిర్మాతగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఎస్ జె సూర్య నటిస్తున్న 'కిల్లర్' సినిమా షూటింగ్ సెట్‌లో ఓ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటన చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సినిమాకు సంబంధించిన కొన్ని కీలకమైన యాక్షన్ సీన్ల చిత్రీకరణ చెన్నైలోని ఒట్టేరి ప్రాంతంలో ఉన్న ప్రముఖ బిన్నీ మిల్స్ ప్రాంగణంలో జరుగుతోంది. ఈ షూటింగ్ సమయంలో అనుకోకుండా ఒక గ్యాస్ సిలిండర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘోర ప్రమాదంలో మదన్ అనే వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోవడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. ఈ ప్రమాద తీవ్రతకు మరో ముగ్గురు వ్యక్తులకు శరీర భాగాలపై తీవ్రమైన కాలిన గాయాలైనట్లు సమాచారం.

వారితో పాటు సెట్స్‌లో ఉన్న మరో 10 మందికి పైగా సిబ్బందికి స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఇక ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టగా.. గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ అగ్ని ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి, అసలు ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు, ఎస్ జె సూర్య అభిమానులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిత్ర యూనిట్ సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నారు.




## జెట్ స్పీడ్ లో స్పిరిట్ షూట్

ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ కెరీర్‌లోనే మొదటిసారి ఒక పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండటంతో ఆయన లుక్ మరియు స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉండబోతుందా అని అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబర్ లేదా డిసెంబర్ నాటికి సినిమా పూర్తి షూటింగ్ పార్ట్‌ను ముగించాలని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ పక్కా ప్లానింగ్‌తో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు జరుగుతున్న జెట్ స్పీడ్ షెడ్యూల్స్ చూస్తుంటే ఆయన అనుకున్న సమయానికే షూటింగ్ పూర్తయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సినిమాను 2027 మార్చి 5న గ్రాండ్‌గా విడుదల చేయడానికి చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 23న రాబోయే ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ ఇవ్వడానికి సందీప్ వంగ ప్లాన్ చేస్తున్నారట. ఆ రోజే 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన పవర్‌ఫుల్ గ్లిమ్స్ లేదా టీజర్‌ను విడుదల చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఈసారి రెబెల్ స్టార్ బర్త్ డే రోజున థియేట్రికల్ బ్లాస్ట్ పక్కా అని ఫ్యాన్స్ ఇప్పుడే ఫిక్స్ అయిపోయారు.

## డాన్స్ మాస్టర్ పండు కారుకు

# ఘోర ప్రమాదం






తెలుగు టీవీ పరిశ్రమలో తనకంటూ మంచి పేరును సంపాదించుకున్న డాన్స్ మాస్టర్ పండు కారు ఊహించని ప్రమాదానికి గురైంది. విశాఖపట్నం జిల్లాలో అర్ధరాత్రి వేళ ఒక ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో పండు తీవ్రంగా గాయపడ్డారు. ఆనందపురం మండలం లోడగల వారి పాలెం జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. హైవేపై అప్పటికే ఆగి ఉన్న రెండు వాహనాలను, అత్యంత వేగంగా వచ్చిన ఒక బొలెరో కోళ్ల వ్యాన్ బలంగా ఢీకొట్టింది.

ఈ భీకర ప్రమాదంలో డాన్స్ మాస్టర్ పండుకు సంబంధించిన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనతో పాటు వాహనంలో ఉన్న మరో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్టు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి క్షతగాత్రులందరినీ చికిత్స నిమిత్తం తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి వేళ డ్రైవర్ నిద్రమత్తు, అలాగే వాహనం అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద తీవ్రతను పరిశీలించి, ప్రమాదానికి గురైన మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

BCINEET OTT DISTRIBUTION RELEASE

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 142 | గురువారం | 04-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

# “పవన్ కళ్యాణ్ పై రాజకీయ కక్షతో సినీ పరిశ్రమను అవమానించొద్దు

## పాశం యాదగిరికి నిర్మాత రాంకీ స్ట్రాంగ్ కౌంటర్”



రాజకీయాల్లో విమర్శలు చేయడం వేరు.. ఆ నెపంతో ఒక పరిశ్రమ మొత్తాన్ని, దాన్ని నమ్ముకున్న వేలాది కుటుంబాలను అవమానించడం వేరు. పవన్ కల్యాణ్‌పై వ్యక్తిగత కక్షో, రాజకీయ కంచో పెట్టుకుని.. దానికి సినీ ఇండస్ట్రీని ముడిపెడుతూ సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి చేసిన వ్యాఖ్యలు కచ్చితంగా అభ్యంతరకరం, దారుణం అని కౌంటర్ ఇస్తున్నారు సినీ నిర్మాత రాంకీ. మేధావి ముసుగులో ఇండస్ట్రీపై ఆయన వెళ్లగక్కిన విషానికి, సినీ నిర్మాత రాంకీ తనదైన శైలిలో చురకలు అంటించారు.

పాశం యాదగిరి బ్యాక్‌గ్రౌండ్ చూసి, ఆయన జర్నలిజం అనుభవం చూసి ఇన్నాళ్లూ మేధావి అనుకున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఆ కలం, ఆ గళం చూసి ఒక గౌరవం ఉండేది. పాశం కళ్ల ముందే ఎంతో మంది ముఖ్యమంత్రులు మారారు, వందల మంది రాజకీయ నేతలను ఆయన చూశారు. కానీ, ఇంత చదువు చదివి, ఇన్నేళ్ల సీనియారిటీ పెట్టుకుని.. ఈ రోజు ఒక పవన్ కల్యాణ్ లాంటి ఒక రాజకీయ నాయకుడిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక, మధ్యలోకి సినీ ఇండస్ట్రీని లాగి తన సంకుచిత బుద్ధిని బయటపెట్టుకున్నారు పాశం. ఒకవిధంగా ఆయన మాట్లాడే చౌకబారు మాటలు ఆయన స్థాయికి తగవు.

పవన్ కల్యాణ్‌పై అంత రాజకీయ కక్ష ఉంటే ఆయనతో తేల్చుకోవాలి. అంతేగానీ, ఆయనను తిట్టే నెపంతో అసలు ఏ సంబంధం లేని చిత్ర పరిశ్రమపై తన అజ్ఞానాన్ని, విషాన్ని ఎందుకు వెళ్లగక్కుతున్నట్టు? రాజకీయ లబ్ధి కోసం, తన పాతకాలపు మైండ్ సెట్‌తో ఇండస్ట్రీలో ప్రాంతీయ విభేదాలు సృష్టించాలనుకోవడం.. పాశం యాదగిరిలోని అహంకారాన్ని బయటపెడుతోంది. ఇక్కడ పాశం బాగా గుర్తుపెట్టుకోవాల్సింది ఒకటి ఉంది. సినిమా ఇండస్ట్రీకి తెలంగాణ, ఆంధ్రా అనే బేధాల్లేవు. మనమంతా ‘తెలుగువాళ్లం’ అనే ఒకే ఒక్క సూత్రంతో, ఒకే కుటుంబంగా ఇక్కడ కలిసి బతుకుతున్నాం.

సంక్రాంతికో, పండగకో సొంత ఊర్లకు వెళ్లి రావడం మినహా.. మిగతా జీవితం అంతా హైదరాబాద్‌లోనే. ఇక్కడే ఇళ్లు, ఇక్కడే పిల్లల చదువులు, ఇక్కడే పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటున్నారు. సో, ఇండస్ట్రీని విడదీయాలనుకుంటున్న పాశం యాదగిరి పప్పులు ఇక్కడ ఉడకవు.

అయినా.. సినిమా ఇండస్ట్రీ వల్ల తెలంగాణకు ఏమీ జరగడం లేదన్నట్టు మాట్లాడుతున్నారు పాశం యాదగిరి. అసలు ఆయనకు అర్థశాస్త్రం తెలుసా? సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన వందల, వేల కోట్ల రూపాయల చలామణి జరుగుతోంది ఈ హైదరాబాద్ గడ్డ మీదనే. ఇక్కడే సంపాదిస్తున్నారు, ఇక్కడే తింటున్నారు, పైసా పైసాకు ఇక్కడే ప్రభుత్వానికి టాక్సులు కడుతున్నారు. పాశం యాదగిరి వేలెత్తి చూపిస్తున్న వందల కోట్ల రెమ్యూనరేషన్ తీసుకునే పెద్ద పెద్ద స్టార్ హీరోలు సైతం తాము సంపాదించిన మొత్తానికి తెలంగాణలోనే సక్రమంగా పన్నులు చెల్లిస్తున్నారు. అంతటితో ఆగకుండా, ఆ డబ్బును తిరిగి తెలంగాణలోనే విభిన్న వ్యాపారాల్లో, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులుగా పెడుతూ తెలంగాణ ప్రగతికి తోడ్పడుతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విడిపోతుందని తెలియకముందే చాలామంది ఇక్కడ వందల కోట్ల పెట్టుబడులు పెట్టారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా భయపడి ఏ ఒక్కరూ తమ రూపాయిని వెనక్కి తీసుకోలేదు. అదే నమ్మకంతో తెలంగాణలో వ్యాపారాలను కొనసాగిస్తూ లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. వారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కాదా యాదగిరి అని ప్రశ్నిస్తున్నారు సినీ నిర్మాత రాంకీ.

మైక్ దొరికింది కదా అని నోటికొచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోవడానికి ఇక్కడెవరూ చేతగాని వాళ్లు లేరు. పాశం యాదగిరి సీనియారిటీని, ఆయన ఉద్యమ బ్యాక్‌గ్రౌండ్‌ను గౌరవించడం అంటే అర్థం.. ఆయన ఏం మాట్లాడినా పడతారని కాదు. లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధినిస్తూ, రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయాన్ని సమకూరుస్తున్న సినీ రంగాన్ని కించపరిచే హక్కు అసలు యాదగిరికి ఎవరిచ్చాడు? రాజకీయం చేసుకో.. కానీ ఇండస్ట్రీ జోలికొస్తే మాత్రం సహించేది లేదు. ఇప్పటికైనా పాశం యాదగిరి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.

---

# ది హార్ట్ ఆఫ్ ఇరుముడి


## గ్లింప్స్ విడుదల




మాస్ మహారాజా రవితేజ, శివ నిర్వాణ కాంబినేషన్‌లో రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ ‘ఇరుముడి’. ఇందులో రవితేజ సరసన ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా కనిపించనుంది. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్, టీ సిరీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమాపై మంచి బజ్ నెలకొనగా.. తాజాగా, చిత్రబృందం మరో అప్డేట్ ఇచ్చి అంచనాలను మరింత పెంచారు. రవితేజ అభిమానులకు ‘ది హార్ట్ ఆఫ్ ఇరుముడి’ గ్లింప్స్‌తో అదిరిపోయే ట్రీట్ ఇచ్చారు. విడుదలైన గ్లింప్స్‌లో తండ్రీ కూతురు బంధాన్ని అద్భుతంగా చూపించి ప్రేక్షకులను కట్టిపడేశారు. 1:24 సెకండ్లు ఉన్న ఈ గ్లింప్స్‌కు జీవి ప్రకాష్ కుమార్ ఇచ్చిన సంగీతం అదిరిపోయింది. హృదయాలకు హత్తుకునేలా ఉన్న ఈ ట్యూన్ అందరినీ ఆకట్టుకుంటుంది. ఇక ఇందులో తన కూతురితో రవితేజ సంతోషంగా గడుపుతున్న సమయంలోనే ఓ కీలక పరిణామం చోటుచేసుకోగా.. తన కూతురు మందు మానేయమని అడుగుతుంది. దీంతో రవితేజ అయ్యప్ప స్వామి భక్తుడిగా మారిపోతాడు. ది హార్ట్ ఇరుముడి పేరుతో విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను మైమరిపిస్తున్నాయి. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో ఆగస్టులో థియేటర్స్‌లోకి తీసుకురాబోతున్నారు. ఈ సినిమా కోసం రవితేజ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# ‘పెద్ది’ టికెట్ల రేట్ల పెంపుకు

## సర్కార్ గ్రీన్ సిగ్నల్




రామ్ చరణ్ - బుచ్చిబాబు కాంబినేషన్లో రూపొంది, త్వరలో విడుదల కానున్న “పెద్ది” టికెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతినిస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం సదరు చిత్ర నిర్మాతలకు, డిస్ట్రిబ్యూటర్లకు పెద్ద ఊరటనిచ్చినప్పటికీ, సామాన్య ప్రేక్షకుడి జేబుకు మాత్రం అదనపు భారం కానుంది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో సాధారణ టికెట్ ధరపై అదనంగా రూ. 100 వరకు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినివ్వగా.. మల్టీప్లెక్స్ థియేటర్లలో ప్రతి టికెట్ ధరపై అదనంగా రూ. 125 వరకు పెంచుకోవచ్చునని జీవోలో పేర్కొంది. ఈ సినిమాకు సంబంధించి జూన్ 3వ తేదీ రాత్రి ప్రదర్శించే ప్రత్యేక ప్రీమియర్ షోల టికెట్ ధరను ఏకంగా రూ. 600 వరకు పెంచుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ టికెట్ ధరల పెంపు సినిమా విడుదలైన రోజు నుండి గరిష్టంగా 10 రోజుల వరకు మాత్రమే వర్తిస్తుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఆ తర్వాత ధరలు యథావిధిగా సాధారణ స్థితికి వస్తాయి.